





WWW.VIJAYAKERATAM.COM RNI: APTEL/2010/34724

తెలుగు దినపత్రిక

# విజయ కెరటం

నిజం మా ధ్యేయం - ప్రజలే మా లక్ష్యం

VIJAYA KERATAM TELUGU DAILY









సెప్టెంబర్ 6 ఆదివారం 2026 | సంపుటి : 18 | సంచిక : 214 | పేజీలు : 4 | వెల రూ. 2.00/- | ఎడిటర్ : యం.డి.మక్సూద్ అహ్మద్

SUNDAY SEPTEMBER 6 2026 | VOL:18 | ISSUE: 214 | PAGES:4 | Rs. 2:00 | EDITOR:MD. MaKsood Ahmed


# వెయ్యి రోజుల పాలన నకిరేకల్ లో సీఎం బహిరంగ సభ.












**నకిరేకల్ సెప్టెంబర్ 5 విజయ కెరటం ప్రతినిధి ,**

నకిరేకల్ కేంద్రంలోని రాజీవ్ గాంధీ మినీ స్టేడియం గ్రౌండ్ లో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన,ప్రారంభోత్సవాలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏ.రేవంత్ రెడ్డి ప్రారంభించాల్సిన కార్యక్రమాలు

(1) 32 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన 100 పడకల ఆసుపత్రి ప్రారంభం.

(2) 200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన.

(3) 45.6 కోట్ల రూపాయల వ్యయంతో నకిరేకల్ – గురజాల రోడ్డు నుండి భైరవుని బండ వరకు, భైరవుని బండ నుండి అమ్మనబోలు రోడ్డు, మరియు అమ్మనబోలు నుండి రామంజపురం రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన

(4) 20 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సమీకృత మండల కార్యాలయాల సముదాయానికి శంకుస్థాపన.

(5) 9.85 కోట్ల రూపాయల వ్యయంతో నకిరేకల్ మున్సిపాలిటీలో నిర్మించనున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్ కు శంకుస్థాపన.

(6) కోటి 10 లక్షల రూపాయల వ్యయంతో నకిరేకల్ మున్సిపాలిటీలో నిర్మించనున్న ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన.

(7) 2.74 కోట్ల రూపాయల వ్యయంతో కేతేపల్లి మండలం, గుడిపల్లి లో నిర్మించిన 33/11 కెవి సబ్స్టేషన్ ప్రారంభోత్సవం.

(8) 3.63 కోట్ల రూపాయల వ్యయంతో యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, మునిపాములలో నిర్మించనున్న 33/11 కెవి సబ్ స్టేషన్ కు శంకుస్థాపన .

(9) 17.5 కోట్ల రూపాయల వ్యయంతో నకిరేకల్ మున్సిపాలిటీలో

(మిగతా 2వ పేజీలో..)

# రేవంత్ రెడ్డి కామెంట్స్..



నల్లగొండ జిల్లా.. కాంగ్రెస్ ఖిల్లా..

నకిరేకల్ గడ్డ.. కాంగ్రెస్ అడ్డా..

2029 అసెంబ్లీ ఎన్నికల్లో ఇందిరమ్మ పాలన ఖాయం.

నకిరేకల్ లో.. కృష్ణా, గోదావరి నదులు ఉప్పొంగితే ఎలా ఉంటుందో.. ఇక్కడి జన సంద్రం అలా ఉంది.

1000 రోజుల్లో ఎన్నో గొప్ప పథకాలను ప్రవేశపెట్టి గ్రాండ్ సక్సెస్ అయ్యింది.

పండగ నాడు గంగిరెద్దు మాదిరిగా.. దీ=ా నాయకుల తీరు.

BRS పదేళ్ల పాలన.. కాంగ్రెస్ 1000 రోజుల పాలనను పోల్చి చూడండి.

మా ప్రభుత్వాన్ని విమర్శించే వారికి సూటి ప్రశ్న... మీ హయంలో తెచ్చిన ఏ పాతకం రద్దు చేయలేదు.

ORR అమ్ముకొని.. మింగి.. కుర్చీ మీద నుంచి దిగి పోయాడు.

ఎన్నికల సంఘాన్ని అడ్డుపెట్టుకొని రైతు బంధు వేయలేదు.

మీ రుణమాఫీ ఏమైంది..? మేం వచ్చి 2 లక్షలు రద్దు చేశాం.. 30 వేల కోట్లు ఖర్చు చేశాం.

రుణమాఫీ మీద సిద్దిపేట, సిరిసిల్లలో చర్చకు సిద్ధం.

(మిగతా 2వ పేజీలో..)

# అసెంబ్లీకి ముందే కేబినెట్ విస్తరణ?

**హైదరాబాద్: సెప్టెంబర్ 5 విజయ కెరటం ప్రతినిధి**

తెలంగాణ మంత్రివర్గం నుంచి కొండా సురేఖను బర్తరఫ్ చేయడంతో రాష్ట్ర కేబినెట్ లో ఖాళీల సంఖ్య మూడుకు చేరింది ఈ నెల 7 నుంచి అసెంబ్లీ సమావేశాలు జరగనుండడంతో ఈలోపే ఆ మూడు మంత్రి పదవులను భర్తీ చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ హై కమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మంత్రివర్గ విస్తరణ ఆదివారం ఉండే ఛాన్స్ ఉందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి రాష్ట్ర అసెంబ్లీలో మొత్తం శాసన సభ్యుల సంఖ్య 117 ఇందులో మంత్రి పదవులు15 శాతానికి మించరాదుసీఎం రేవంత్ రెడ్డి, కేబినెట్ విస్తరణలో బీసీ సామాజికవర్గా నికి అవకాశం దక్కడం పక్కఅనే చెప్పాలి

(మిగతా 2వ పేజీలో..)



## పశువైద్యశాల ప్రారంభించిన ముఖ్యమంత్రి.

**నకిరేకల్ సెప్టెంబర్ ఐదు విజయ కెరటం ప్రతినిధి**

శనివారం రోజు వెయ్యి రోజుల పాలనపై నకిరేకల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు అందులో





భాగంగా ప్రాంతీయ పశు వైద్యశాల సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు




విజయకెరటం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# పొంచి ఉన్న ఎల్‌నినో ముప్పు...

ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులు కేవలం హెచ్చరికల స్థాయిలోనే ఉండిపోవడం లేదు. అవి ఇప్పుడు ప్రత్యక్ష ప్రమాదంగా మారుతున్నాయి. పసిఫిక్ మహాసముద్రంలో బలపడుతున్న ఎల్‌నినో పరిస్థితులు రాబోయే నెలల్లో మానవాళిపై తీవ్ర ప్రభావం చూపనున్నాయని ప్రపంచ వాతావరణ సంస్థ స్పష్టం చేసింది. ఈ ప్రభావం ఫిబ్రవరి 2027 వరకూ కొనసాగే అవకాశం ఉందన్న హెచ్చరికను తేలికగా తీసుకోవడానికి వీల్లేదు.భారతదేశంలో ఇప్పటికే దీని సంకేతాలు కనిపిస్తున్నాయి. ఆగస్టులో దేశవ్యాప్తంగా సాధారణం కంటే 16 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. 1901 నుంచి ఇప్పటివరకు ఎన్నడూ లేనంత అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సెప్టెంబరులోనూ సాధారణ సగటులో 91 శాతం కంటే తక్కువ వర్షపాతమే నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (IMD) అంచనా వేసింది. వర్షాలు తగ్గి, ఎండ తీవ్రత పెరగడం కేవలం అసౌకర్యం కాదు. ఇది వ్యవసాయం, నీటి వనరులు, ఆహార భద్రతపై నేరుగా ప్రభావం చూపే పరిస్థితి ఉంది. ఎల్‌నినో ప్రభావం రుతుపవనాలకే పరిమితం కాదు. శీతాకాలంపైనా దాని నీడ పడుతోంది. దేశంలో చలికాలపు రోజుల సంఖ్య క్రమంగా తగ్గుతోందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఉత్తర భారతంలో ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల్లో ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరుగుతున్నాయి. పంట చేతికొచ్చే దశలో వీచే వేడిగాలులు రబీలో కీలకమైన గోధుమ, వరి దిగుబడిని భారీగా తగ్గించే ప్రమాదం కనిపిస్తోంది. ఇది దేశ ఆహార భద్రతకు సవాలుగా మారే అవకాశం ఉంది. గోధుమపై ఆధారపడి ఉన్న కోట్లాది మంది రైతులు, వినియోగదారులు దీని ప్రభావాన్ని అనుభవించక తప్పదు. ఇప్పుడు కేవలం హెచ్చరికలు వినడం సరిపోదు. ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. నీటి నిల్వలను సమర్థంగా నిర్వహించడం, వేడిని తట్టుకునే విత్తనాల వినియోగాన్ని ప్రోత్సహించడం, ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రణాళికలు సిద్ధం చేయడం అత్యవసరం. రైతాంగానికి సమాచారం అందించడం, సమన్వయంతో చర్యలు చేపట్టడం అవసరం. తెలంగాణ వ్యాప్తంగా సాధారణ వర్షపాతం కన్నా తక్కువ వర్షపాతం నమోదైంది. దీని వల్ల పంటలు, పండ్ల తోటలు ఎండిపోతున్నాయి. ముఖ్యంగా నల్గొండ, మహబూబ్ నగర్, మెదక్,కరీంనగర్,వ జిల్లాల్లో ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉంది. సాధారణంగా నల్గొండ జిల్లాలో వర్షాలు తక్కువ గా కురుస్తాయి. పైగా భూగర్భ జలాలు కూడా తక్కువే. వర్షాలు తగినంత గా కురవక పోవడం తో బోరు బావుల పై ఆధార పడి రైతులు వ్యవసాయాన్ని సాగిస్తున్నారు. ఎండ తీవ్రత వల్ల బోరు బావుల్లోనూ జలాలు తగ్గిపోయి రైతులు నానా అవస్తలు పడుతున్నారు. ఇప్పటికే నల్గొండ జిల్లాలో బత్తాయి,మామిడి, జామ తోటలు వాడు ముఖం పట్టాయి. జిల్లాలో వారి సాగు సగానికి పడిపోయింది. వేసిన పంటలు చేతికొస్తాయనే నమ్మకం కూడా లేదు. ఎన్నడు లేని విధంగా రైతులు గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ఎల్‌నినో ఒక సహజ దృగ్విషయం కావచ్చు. కానీ దాని ప్రభావాన్ని తగ్గించుకోవడం మన చేతుల్లోనే ఉంది. సమయానికి స్పందించకపోతే, ఆందోళనలు వాస్తవాలుగా మారే ప్రమాదం ఉంది. వాతావరణ మార్పులను ఎదుర్కోవడంలో అప్రమత్తతే ఏకైక మార్గం. రానున్న గడ్డు పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని రైతాంగాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఉంది. దీని వల్ల సమాజం కూడా రక్షించబడుతుంది.

– సమీ, సీనియర్ జర్నలిస్ట్.

# వెయ్యి రోజుల పాలన నకిరేకల్‌లో సీఎం బహిరంగ సభ.

మొదటి పేజీ తరువాయి)

పాత ఎన్ హెచ్ –9 రహదారి విస్తరణ, పటిష్టపరిచే పనులు.

(10) 6.25 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నకిరేకల్ మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన.

(11) 6.25 కోట్ల రూపాయల వ్యయంతో చిట్యాల లో నిర్మించనున్న చిట్యాల మున్సిపాలిటీ కార్యాలయ భవనానికి శంకుస్థాపన.

మొత్తం 344 కోట్ల 92 లక్షల రూపాయల వ్యయంతో పైన పేర్కొన్న అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి

నకిరేకల్ బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రితోపాటు, హాజరైన నీటిపారుదల శాఖ శాఖ మంత్రి ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి ,రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ప్రభుత్వ విప్ ,ఎం ఎల్ ఏ లు వేముల వీరేశం,బీర్ల ఐలయ్య, ఎం ఎల్ సి లు నెల్లికంటి సత్యం,శంకర్ నాయక్, మునుగోడుఎం ఎల్ ఏ కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి,తుంగతుర్తి ఎం ఎల్ ఏ మందుల సామేలు,భువనగిరి ఎం ఎల్ ఏ కుంభం అనిల్ కుమార్ రెడ్డి ,నాగార్జున సాగర్ ఎం ఎల్ ఏ కుందూరు జయవీర్ రెడ్డి,మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మా రెడ్డి,దేవరకొండ శాసన సభ్యులు బాలు నాయక్, జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్,ఎస్ పి శరత్ చంద్ర పవర్, ఇతర అధికారులు,ప్రజాప్రతినిధులు.

# అసెంబ్లీకి ముందే కేబినెట్ విస్తరణ?

మొదటి పేజీ తరువాయి)

ఎందుకంటే బీసీ మంత్రి అయిన కొండా సురేఖను పదవి నుంచి తప్పించినందున... బీసీ సామాజికవర్గం నుంచి ఒకరిని కేబినె ట్‌లోకి తీసుకోవడం ఖాయమే. అని తెలుస్తుంది. ఆశావహులు అనేక మంది ఉన్నారు. బీసీ సామాజికవర్గం నుంచి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముందు వరుసలో ఉన్నారట. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పేరు కూడా పరిశీలనలో ఉందట. కేబినెట్ నుంచి తప్పించింది మహిళను కదా... ఆ ప్లేస్‌లో మహిళనే తీసుకోవాలి కదా..? అనే చర్చకు

# లక్కీ లాటరీ సీఎం రేవంత్‌ను కూల్చే రోజులు త్వరలోనే ఉన్నాయి: కేటీఆర్

### రేవంత్ ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ అన్న కేటీఆర్

### 420 మోసాలకు గాను రేవంత్ 420 సార్లు రాజీనామా చేయాలని డిమాండ్

### మంత్రులు కమీషన్ల కోసం కొట్టుకుంటున్నారని ఆరోపణ



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ యువతకు స్కిల్ లేదనడానికి రేవంత్ రెడ్డికి ఏ అర్హత ఉందని, ఆయన స్వయంగా ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో చేసిన మోసాలపై బీఆర్ఎస్ నిర్వహించిన 'యువభేరి' సభలో పాల్గొన్న కేటీఆర్, కేవలం లక్కీ లాటరీ తగలడం వల్లే రేవంత్ సీఎం అయ్యారని ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీనే గడగడలాడించిన తెలంగాణ యువశక్తికి రేవంత్ రెడ్డి ఓ లెక్కే కాదన్నారు. ఎన్నికల ముందు యూత్ డిక్లరేషన్ పేరిట పెద్ద పెద్ద మాటలు చెప్పిన కాంగ్రెస్ నేతలు, అధికారంలోకి వచ్చాక ఉద్యోగాలు ఇవ్వడం మానేసి లూటీఫికేషన్‌లు నడుపుతున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే పదవికి కేసీఆర్ రాజీనామా చేయాలంటున్న కాంగ్రెస్ నేతలకు కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన కేసీఆర్ రాజీనామా చేయాలా, లేక ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను వంచించిన రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలా అని ప్రశ్నించారు. ప్రజలకు చేసిన 420 రకాల మోసాలకు గానూ రేవంత్ రెడ్డి 420 సార్లు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేవలం ఒక్క మంత్రిని బర్తరఫ్ చేయడం కాదని, త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వాన్నే బర్తరఫ్ చేసే రోజులు రాబోతున్నాయని హెచ్చరించారు. మంత్రులు కమీషన్ల కోసం కొట్టుకుంటున్నారని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తమ ప్రభుత్వం 2.32 లక్షల ఉద్యోగాలు ఇస్తే, ఈ వెయ్యి రోజుల్లో కాంగ్రెస్ ఇచ్చినవి కేవలం 16 వేల ఉద్యోగాలేనని చెప్పారు. ఉద్యోగాల కల్పనపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు.

# కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి: పొన్నం ప్రభాకర్ డిమాండ్

### వెయ్యి రోజులుగా సభకు రాకుండా జీతం తీసుకుంటున్నారని ఆరోపణ

### కేసీఆర్ వైఖరికి నిరసనగా 6న ఇందిరా పార్క్ వద్ద కాంగ్రెస్ మహా ధర్నా

### ధర్నాలో కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనను వివరిస్తామన్న మంత్రులు

### సన్నాహక సమావేశంలో పాల్గొన్న మంత్రులు పొన్నం, శ్రీధర్ బాబు



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన ఎమ్మెల్యే పదవికి తక్షణమే రాజీనామా చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధిగా తన బాధ్యతలు నిర్వర్తించని వ్యక్తి ఆ పదవిలో కొనసాగడం సమంజసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విషయమై ఈ నెల 6న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద 'మహా ధర్నా' నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ ధర్నాకు సంబంధించిన సన్నాహక సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రానికి వందేళ్ల నష్టం వాటిల్లిందని విమర్శించారు. "వెయ్యి రోజులుగా ఎమ్మెల్యేగా వేతనం తీసుకుంటున్న కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని, కనీసం తన నియోజకవర్గ ప్రజలకు కూడా అందుబాటులో ఉండటం లేదు. ప్రతిపక్ష నేతగా ఆయన పూర్తిగా విఫలమయ్యారు" అని ఆరోపించారు. కేసీఆర్ వైఖరిని ప్రజల దృష్టికి తీసుకెళ్లడానికే ఈ నిరసన కార్యక్రమం చేపడుతున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఇదే వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజాపాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తామని ఆయన తెలిపారు. ఈ మహా ధర్నాను విజయవంతం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.

# రేవంత్ రెడ్డి కామెంట్స్..

మొదటి పేజీ తరువాయి)

మీరు రుణమాఫీ ఎంత..? మేం ఎంత చేశాం..? అసెంబ్లీలో చర్చకు సిద్ధం.

గత 30 నెలల్లో.. 1 లక్షా 70 వేల కోట్లు రైతులకు ఖర్చు చేశాం..

దమ్ముంటే మామ, అల్లుండ్లు.. తండ్రి కొడుకులు అసెంబ్లీకి రావాలి.

మహిళలు బస్సు ఎక్కితే రూపాయి లేకుండా ఉచిత బస్సు ప్రయాణం చేస్తున్నారు.. 11 వేల కోట్ల రూపాయలు చెల్లించాం.

మహిళలకు నెలకు 10 వేల రూపాయలు మిగులుతున్నాయి.

BRS ఆటో డ్రైవర్లను ఉసిగొల్పింది.. ఉచిత బస్సు ప్రయాణం రద్దు చెయ్యం.

మహిళలకు RTC బస్సులు, పెట్రోల్ బంక్, సోలార్ పవర్, లలో మహిళా సంఘాలకు ఉపాధి ఇస్తున్నాం.

హైటెక్ సిటీ శిల్పారామం పక్కన వెయ్యి కోట్ల రూపాయల విలువైన భూమి ఇచ్చి.. ఆడబిడ్డలకు ఉపాధి చూపెట్టినం.

మహిళలకు సున్నా వడ్డీ రుణాలు ఇస్తున్నాం.

ప్రభుత్వ కార్యాలయాలు, హాస్పిటల్, స్కూల్స్ లో ఆడబిడ్డలకు వ్యాపారం అప్పజెప్పినం.

KCR ఏనాడైనా ఆడబిడ్డల గురించి ఆలోచించాడా..?

యువకుల కోసం ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చినాశీ.

BRS పాలనలో నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడారు.

ఇందిరమ్మ పాలన పోవాలి.. దోపిడి పాలన రావాలని కుట్రలు.

అన్నివర్గాల ప్రజలను కన్నబిడ్డల్ల చుకుకుందటున్నం.

KCR జవీ అయితే కుటుంబ సభ్యులు మంత్రులు, పదవులు.

రేవంత్ జవీ అయితే.. పేద, బీద బడుగులు పదవులు దక్కాయి.

శంకర్ నాయక్, అద్దంకి దయాకర్, CPI సత్యం లకు మీాజ ఇచ్చాం.

KCR పోయాక.. ట్యాంక్ బండ్ మీద విగ్రహం పెట్టుకోవాలని చూశారు.

మేం సర్దార్ పాపన్న సహా ప్రముఖుల విగ్రహాలు పెట్టుకున్నాం.

KCR పాలనలో రావు లకే పదవులు దక్కాయి.

KCR CM అయితే.. రాసుకోవడానికి పేపర్, చూసుకోవడాని ౯జ, దోచుకోవడానికి తెలంగాణ ఇచ్చాడు.

1 కోటి 6లక్షల రేషన్ కార్డులు.. 3 కోట్ల 48 మందికి సన్న బియ్యం ఇస్తున్నాం.

BRS కార్యకర్తలకు సన్న బియ్యం, 200 ఉచిత కరెంట్, ఉచిత విద్యుత్, రైతు రుణమాఫ్, వడ్లు కొనలేదా..? రైతు భరోసా తీసుకోలేదా..? 500 గ్యాస్ సిలిండర్ ఇవ్వలేదా..? ఆరోగ్యశ్రీ ఇవ్వలేదా..?

బావ, భామ్మర్దులు పదవులు లేవని గుక్కపట్టి ఏడుస్తున్నారు.

రేవంత్ రెడ్డి కి చదువు రాదని అంటున్నారు.. ఆ సంస్కారమే మిమ్ములను LB నగర్ చౌరస్తాలో చింత బరిగే పట్టి కొట్టలేదు.

సొంత చెల్లికి రాఖీ పండుగకు పిలవలేదు.. నేను సీతక్క, కొండ సురేఖ లని గౌరవించా.

KTR గుంటూరు చదువు చదివి.. ఆ తెలివి ఇక్కడ చూపిస్తున్నాడు.

తెలంగాణ ను బందిపోట్ల ముఠా లెక్క దోచుకున్నారు.



# టీఎంజేఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ





- **ఈ నెల 12న హైదరాబాద్‌లో మూడో రాష్ట్ర మహాసభలు**
- **జయప్రదం చేయండి.. --మాదిగ జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలిరావాలి: బూర్గుల నాగేందర్**

**వరంగల్ విజయ కెరటం సెప్టెంబర్ 05:**

తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం (టీఎంజేఫ్) మూడో రాష్ట్ర మహాసభలను ఈ నెల 12న హైదరాబాద్‌లో నిర్వహించనున్నట్లు టీఎంజేఫ్ ఫౌండర్, రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల నాగేందర్ తెలిపారు. మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్రంలోని మాదిగ జర్నలిస్టులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హనుమకొండలో టీఎంజేఫ్ హనుమకొండ, వరంగల్ జిల్లా నాయకుల ఆధ్వర్యంలో మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య, మాజీ వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాసభల్లో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, మాదిగ జర్నలిస్టుల హక్కులు, వృత్తిపరమైన ఇబ్బందులు, జర్నలిస్టుల సంక్షేమం తదితర అంశాలపై చర్చించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా బూర్గుల నాగేందర్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతుకగా పనిచేస్తూ, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన, ఆర్థిక, సామాజిక సమస్యల పరిష్కారానికి సంఘటితంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా మాదిగ జర్నలిస్టులకు వృత్తిపరంగా సమాన అవకాశాలు, తగిన గుర్తింపు, సంక్షేమం, భద్రత కల్పించే అంశాలపై మహాసభల్లో సమగ్రంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మాదిగ జర్నలిస్టులు ఐక్యంగా ముందుకు వచ్చి తమ హక్కుల సాధన కోసం కృషి చేయాలని నాగేందర్ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో జరిగే మూడో రాష్ట్ర మహాసభలకు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో టీఎంజేఫ్ రాష్ట్ర కార్యదర్శి అశోక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బొల్లెపాక రాజేష్, పసుల తిరుపతి, రాష్ట్ర అధికార ప్రతినిధి పెండ్యాల సుమన్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు సందేల రాజు, జిల్లా కార్యదర్శులు భాస్కర్, శ్రీకాంత్, సీనియర్ నాయకుడు పెండెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ మీడియా సంస్థలకు చెందిన జర్నలిస్టులు గణిపాక అనిల్, వడ్డేపల్లి రాజు, బరిగెల కార్తీక్, దామెర ప్రవీణ్, జన్ను అనిల్, హనుమకొండ విజయ్, దామెర వేణు తదితరులు పాల్గొన్నారు.

# 8న ఆశా, 9న అంగన్వాడి చలో అసెంబ్లీ జయప్రదం చేయండి







**ఆశా ,అంగన్వాడి అధికారులకు వినతి**

**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . సెప్టెంబర్ 5. విజయ కెరటం.**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆశా, అంగన్వాడీలకు 18000 వేతనం నిర్ణయించి అమలు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 8న ఆశా, 9న అంగన్వాడి చలో అసెంబ్లీ కార్యక్రమాలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు లకపాక రాజు పిలుపునిచ్చారు.శనివారం సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంగన్వాడీ జిల్లా సంక్షేమ అధికారిణి కృష్ణవేణి కి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిపాలనాధికారి మాహముద్ అలీ లకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు పనికి తగిన పారితోషకాలు కాకుండా ఫిక్స్ వేతనం 18000, ఆరోగ్య భీమా ఏఎన్ఎం చదివిన ఆశా లకు పదోన్నతులు కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అంగన్వాడీలకు గౌరవ వేతనాలు కాకుండా కనీస వేతనం 18000 నిర్ణయించి అమలు చేస్తామని మేనిఫెస్టోలో ప్రకటించి మూడు సంవత్సరాలు కావస్తున్న అతిగతి లేదని ఆరోపించారు. సెప్టెంబర్ లో ప్రారంభమవుతున్న అసెంబ్లీ సమావేశాలలో మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆశా,అంగన్వాడి కార్యకర్తల పోరాటాల సందర్భాల్లో అధికారులు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పోరాటాలు చేస్తున్న ఆశా, అంగన్వాడి టెంట్ శిబిరాల వద్దకు వచ్చి వచ్చేది ప్రజా పాలన, కాంగ్రెస్ ప్రభుత్వం మీ సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పిన మాటలన్నీ మరిచిపోయారని ఆరోపించారు.ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు, ముఖ్యమంత్రి మేనిఫెస్టోను మరొకసారి చదువుకోవాలని కార్మికులకు ఇచ్చిన హామీలను అమలుకు పూనుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, జిల్లా సహాయ కార్యదర్శి పెంజర్ల సైదులు, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ సెక్రటరీ అవుట రవీందర్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞాపకాల్లో చిరంజీవిగా నిలిచిన శ్రీనివాస్ గౌడ్...

# ఆకలితో ఉన్నవారి కడుపు నింపిన ఎస్ఐ సైదులు

**మరణించిన మనిషిని గుర్తు చేసుకోవడం కాదు...**

**ఆయన జ్ఞాపకాలను సేవగా మలిచిన కుటుంబం**

**నల్గొండ, సెప్టెంబర్ 5:విజయ కెరటం ప్రతినిధి**

మనిషి ఈ లోకాన్ని విడిచి వెళ్లిపోవచ్చు... కానీ ఆయన చేసిన మంచి పనులు, ఆయనతో ముడిపడిన జ్ఞాపకాలు మాత్రం ఎప్పటికీ మన మధ్యే జీవిస్తాయి. అలాంటి ఓ మధురమైన జ్ఞాపకాన్ని సేవా కార్యక్రమంగా మలిచి, ఆకలితో ఉన్న ఎంతోమంది కడుపు నింపారు గతంలో నల్గొండ టూ టౌన్ ఎస్ఐగా పనిచేసిన సైదులు ఆయన శ్రీమతి శ్రావణి వారి మామగారు లిఆలేటి శ్రీనివాస్ గౌడ్ గత సంవత్సరం లిసెప్టెంబర్ 5న గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. ఆయన ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థంగా శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలో మానవీయతకు అద్దం పట్టే సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నల్గొండలోని సూర్య కిరణ్ మానసిక వికలాంగుల కేంద్రంలో, అలాగే నల్గొండ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాల్లో రోడ్ల వెంట ఉన్న నిరుపేదలు, ఆకలితో ఉన్న వారికి భోజనం అందించారు. ఒకరి జ్ఞాపకం... వందల మందికి అన్నం శ్రీనివాస్ గౌడ్ జ్ఞాపకాన్ని కేవలం ఇంటి గోడల మధ్య స్మరించుకోకుండా... సమాజంలో ఆకలితో ఉన్నవారి కడుపు నింపడం ద్వారా గుర్తు చేసుకోవడం పలువురి మనసులను కదిలించింది. భోజనం అందుకున్న ప్రతి ఒక్కరి ముఖంలో కనిపించిన చిరునవ్వు... శ్రీనివాస్ గౌడ్ అందించిన నిజమైన నివాళిగా నిలిచింది. మా ఆకలి తీర్చిన మీ కుటుంబానికి ఎప్పటికీ కృతజ్ఞులమే అంటూ పలువురు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ దృశ్యాన్ని చూసిన పలువురు స్థానికులు, ప్రజలు ఎస్ఐ సైదులు మానవతా దృక్పథాన్ని, సేవాభావాన్ని మనస్ఫూర్తిగా అభినందించారు.నివాళి అంటే పూలు కాదు... ఒకరి ఆకలి తీర్చడమే ఒక మనిషి జ్ఞాపకార్థం పూలు పెట్టడం కన్నా ఆకలితో ఉన్న మనిషికి అన్నం పెట్టడం గొప్ప నివాళి అని ఈ కార్యక్రమం మరోసారి చాటిచెప్పింది.శ్రీనివాస్ గౌడ్ జ్ఞాపకాన్ని సేవగా మార్చిన సైదులు దంపతుల ఆలోచనకు పలువురు ప్రశంసలు కురిపించారు. మానవత్వం ఇంకా బతికే ఉందని చాటిచెప్పే ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమంలో వాలంటీర్లు శ్రీకాంత్, సందీప్, చందు, గణేష్, ఎలేందర్ తదితరులు పాల్గొని తమ వంతు సహకారం అందించారు.ఒక మనిషి వెళ్లిపోయాడు... కానీ ఆయన జ్ఞాపకం ఎంతోమంది కడుపు నింపుతోంది.



## కుడా చైర్‌పర్సన్‌గా గుండు సుధారాణి ప్రమాణ స్వీకారం

**ఘనంగా జరిగిన కార్యక్రమం.. భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు**





**వరంగల్,విజయ కెరటం సెప్టెంబర్ 05:**

కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) చైర్‌పర్సన్‌గా గుండు సుధారాణి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రమాణ స్వీకార మహోత్సవానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కడియం శ్రీహరి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ హాజరై గుండు సుధారాణికి అభినందనలు తెలిపారు.అలాగే 20వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొరివి పరమేశ్వర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల్గొండ రమేష్, ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చిలువేరు శ్రీనివాస్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గుండు సుధారాణికి కుడా చైర్‌పర్సన్‌గా బాధ్యతలు అప్పగించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వరంగల్ నగరం, పరిసర ప్రాంతాల అభివృద్ధిలో కుడా కీలక పాత్ర పోషిస్తుందని, పట్టణ ప్రణాళిక, మౌలిక వసతులు, ప్రజలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కొమ్ముల సందీప్, ఇనుగాల బాబు లెనిన్, తత్తర లక్ష్మణ్, బత్తుల వినోద్,వెల్దండి లక్ష్మణ్, మార్త ఆంజనేయులు, తోట బాలరాజు సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త తదితరులు పాల్గొన్నారు

## జిల్లా బాల భవన్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**సూర్యాపేట: సెప్టెంబర్ 5 విజయ కెరటం ప్రతినిధి**



జిల్లా బాల భవన్‌లో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాఎరు. భారతదేశ తొలి ఉపరాష్ట్రపతి, మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త, విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని జిల్లా బాల భవన్ సూపరింటెండెంట్ బండి రాధాకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి విశ్రాంత అధ్యాపకులు హమీద్ ఖాన్ ముఖ్య అతిథిగా హాజరై డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఏ రంగంలో విద్యను, నైపుణ్యాన్ని, జ్ఞానాన్ని ఇతరులకు బోధించే వారైనా గురువులేనని అన్నారు. తాము అందించే విద్య, శిక్షణ ద్వారా విద్యార్థులలో ప్రతిభను వెలికితీసి, వారిని ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దడమే ప్రతి గురువు ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. సమాజం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య అందేలా విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఉపాధ్యాయ వృత్తికి సమాజంలో ఉన్న గౌరవాన్ని మరింత పెంచే బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపై ఉందని హమీద్ ఖాన్ అన్నారు. ఎందరో మహనీయులు తమ జీవితాలను సమాజ అభివృద్ధికి అంకితం చేసి, భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం ఎంతగా అభివృద్ధి చెందినప్పటికీ, ఉపాధ్యాయుడి స్థానాన్ని, విద్యార్థిని తీర్చిదిద్దడంలో ఆయన పాత్రను ఏ సాంకేతికతా భర్తీ చేయలేదని అన్నారు. ఉపాధ్యాయులు కూడా నిరంతరం కొత్త విషయాలను నేర్చుకుంటూ, మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు జ్ఞానం, నైపుణ్యాలను అందిస్తూ వారి భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులందరికీ ఈ సందర్భంగా ఆయన వందనాలు తెలిపారు. అనంతరం బాల భవన్‌లోని చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేసి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాల భవన్ సిబ్బంది దాసరి ఎల్లయ్య, కడియాల సత్యనారాయణ సింగ్, నాసబోయిన ఉమారాణి, బండారు వీరయ్య, సూరేపల్లి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో మంత్రి వెంకటరెడ్డి

**హైదరాబాద సెప్టెంబర్ 5 విజయ కెరటం ప్రతినిధి**



భాగ్యలత చిట్స్ నల్లగొండకు చెందిన తేలుకుంట శ్రీనివాస్ -- రచన దంపతుల కుమార్తె శ్రీజ గారి వివాహ వేడుకకు తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు హాజరై నూతన వధూవరులు శ్రీజ -- విశ్వ సాయి దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన దంపతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఆనందాలతో నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గుమ్మల మోహన్ రెడ్డి సీనియర్ జర్నలిస్టు కోటగిరి దేవాదినం తదితర ప్రముఖులు పాల్గొన్నారు

## చంద్రకాంత్ కు ఉత్తమ ఫిజికల్ డైరెక్టర్ పురస్కారం

**సికింద్రాబాద్: సెప్టెంబర్ 5 విజయ కెరటం ప్రతినిధి**



ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో భాగంగా, శనివారం రోజు అబిడ్స్ లోని స్టాన్లీ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన సభలో, బన్సీలాల్ పేట్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేస్తున్న యం.చంద్రకాంత్, ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడి పురస్కారాన్ని, హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి యాదయ్య చేతుల మీదుగా అందుకున్నారు.

విజయ కెరటం
తెలుగు దినపత్రిక

## ఎండుతున్న వరి ఆందోళనలో రైతన్నలు ప్రభుత్వం ఆదుకోవాలి.

- తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులుముదిరెడ్డి సుధాకర్ రెడ్డి డిమాండ్.

**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. సెప్టెంబర్ 5. విజయ కెరటం .**



ఎల్ నీనో ప్రభావంతో అడుగంటిన భూగర్భ జలాలు బోర్లు పోయాక రైతులు వేసిన పంటలో డెబ్బై శాతం పంట ఇప్పటికే పూర్తిగా ఎండిపోయి రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారని తక్షణమే ప్రభుత్వం స్పందించి నష్టపోయిన పంట పొలాలకు అంచనా వేసి ఆర్థిక వ్యయాన్ని ప్రకటించి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నలగొండ మండలంలోని రసుల్పురం గ్రామంలోని ఎండిపోయిన పంట పొలాలను రైతు సంఘం బృందం పరిశీలించారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఏ ఎం ఆర్ పి కాలువ ద్వారా డిస్ట్రిబ్యూటరీ 37 క్రింద ఉన్న గ్రామాల చెరువులను, కుంటలను వెంటనే నింపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ చెరువులను నింపడం ద్వారా భూగర్భ జలాలు పెరిగి బోర్లు పోయడంతో కొంత పంటలను కాపాడుకోవచ్చని , పశువులకు గొర్రెలకు మేకలకు పక్షులకు జీవనాధారమ్ అవుతాయని తెలిపారు.కృష్ణా జలాలతో నింపి ప్రజల కష్టాలను తీర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు సయ్యద్ హసీమ్, నలపరాజు సైదులు, మండల కార్యదర్శి దొండ కృష్ణారెడ్డి మండల నాయకులు బొల్లు రవీందర్, పగిళ్ల సైదులు, గుండెబోయిన జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సేవలన్నీ ఆన్‌లైన్‌లోనే.. ఆర్థిక లావాదేవీలపై నేరుగా ఫిర్యాదు చేయండి: కమిషనర్ హన్మంత రెడ్డి....

**సూర్యాపేట సెప్టెంబర్ 5 విజయ కెరటం ప్రతినిధి సూర్యాపేట:**



మున్సిపాలిటీ ద్వారా అందించే వివిధ సేవలు పూర్తిగా ఆన్‌లైన్ ప్రక్రియలోనే, నిబంధనల ప్రకారం జరుగుతున్నందున ప్రజలు ఎలాంటి మధ్యవర్తులను ఆశ్రయించవద్దని సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డి సూచించారు. భవన నిర్మాణ అనుమతులు, ఎల్ఆర్ఎస్ ప్రొసీడింగ్స్ జారీ, ఇంటి నంబర్ల మంజూరు, జనన ధ్రువీకరణ పత్రాల జారీ తదితర సేవలకు సంబంధించి నేరుగా మున్సిపల్ కార్యాలయ అధికారిక ప్రక్రియను మాత్రమే అనుసరించాలని ఆయన కోరారు. మున్సిపాలిటీ నుంచి జారీ చేసే భవన నిర్మాణ అనుమతులు, ఎల్ఆర్ఎస్ ప్రొసీడింగ్స్, ఇంటి నంబర్లు, జననా -మరణ సర్టిఫికెట్లు తదితర సేవలన్నీ నిర్దేశిత నియమ నిబంధనల మేరకు ఆన్‌లైన్ విధానంలోనే మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సేవలు ఇప్పిస్తామంటూ ఎవరైనా మధ్యవర్తులు, దళారులను ఆశ్రయించవద్దని స్పష్టం చేశారు.మున్సిపల్ సిబ్బంది ఎవరైనా సేవల కోసం డబ్బులు అడిగినా, ఇతర ఆర్థిక లావాదేవీలకు పాల్పడాలని కోరినా వెంటనే తన దృష్టికి తీసుకొని వొస్తే వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగు నని కమిషనర్ హన్మంత రెడ్డి సూచించారు. ప్రజలకు పారదర్శకంగా, నిబంధనల ప్రకారం మున్సిపల్ సేవలు అందించడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అనితకు ప్రతిష్టాత్మక అవార్డు

**యాదాద్రి భువనగిరి జిల్లా, సెప్టెంబర్ 5 విజయ కెరటం ప్రతినిధి**




ఉత్తమ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట ZPHS పాఠశాలలో School Assistant (Bio-Science) గా విధులు నిర్వహిస్తున్న శ్రీమతి అనిత జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికై ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నారు. భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు శ్రీ బీర్ల ఐలయ్య మరియు అదనపు కలెక్టర్ శ్రీ భాస్కర్ రావు, జిల్లా విద్యాశాఖధికారి బిక్షపతి మరియు ZP సీఈఓ శోభరాణి చేతుల మీదుగా శ్రీమతి . అనిత ఈ అవార్డును స్వీకరించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, వారిలో శాస్త్రీయ ఆలోచనా విధానం, క్రమశిక్షణ, నైతిక విలువలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఆమె చేస్తున్న కృషిని గుర్తిస్తూ ఈ అవార్డుకు ఎంపిక చేశారు.ఈ సందర్భంగా ూా. అనిత మాట్లాడుతూ... "నా సేవలను, నా ప్రతిభను గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఈ అవార్డును అందుకోవడం నాకు ఎంతో ఆనందంగా, గర్వంగా ఉంది. ఈ గౌరవం నా ఒక్కరి విజయం కాదు... నా విద్యార్థుల ప్రేమ, వారి తల్లిదండ్రుల సహకారం, నా సహచర ఉపాధ్యాయుల ప్రోత్సాహం, అధికారుల మార్గదర్శకత్వం కలిసిన ఫలితమే ఈ అవార్డు. ఒక ఉపాధ్యాయురాలిగా విద్యార్థుల జీవితాల్లో మార్పు తీసుకురావడం కంటే గొప్ప గౌరవం మరొకటి లేదు. నా విద్యార్థుల భవిష్యత్తే నా నిజమైన విజయం. ఈ అవార్డు నాకు ఆనందాన్ని ఇవ్వడంతో పాటు, నా బాధ్యతను మరింత పెంచింది. ఇకపై మరింత సేవా దృక్పథంతో, అంకితభావంతో పనిచేస్తూ ప్రతి విద్యార్థిలోని ప్రతిభను వెలికితీసి, వారు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించేలా నా వంతు కృషి చేస్తాను. నాకు లభించిన ఈ గౌరవాన్ని నా విద్యార్థులకు, నా పాఠశాలకు మరియు నా ఉపాధ్యాయ వృత్తికి అంకితం చేస్తున్నాను. ఈ అవార్డు నా ప్రయాణానికి ముగింపు కాదు... మరింత బాధ్యతతో, మరింత అంకితభావంతో విద్యార్థుల కోసం పనిచేసేందుకు ఇది ఒక కొత్త ఆరంభం." అని అనిత భావోద్వేగంతో పేర్కొన్నారు.' ఈ సందర్భంగా ఆమెకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాభిమానులు మరియు పలువురు ప్రముఖులు హృదయపూర్వక అభినందనలు, శు భాకాంక్షలు తెలిపారు. సన్మాన గ్రహిత అనితని TRTF యాదాద్రి జిల్లా అధ్యక్షులు జు మధు సూదన్ రెడ్డి గారు జనరల్ సెక్రటరీ ఎష్ట్ర పురుషోత్తమ చారీ అభినందనలు తెలియ జేశారు. ఈ సన్మాన సభలో deccan cronical union general secretary k jaganmohan reddy శ్రీనివాస్ గేజట్టెడ్ ప్రధానోపాధ్యాయులు జైకేసరం పాల్గొన్నారు

## నీళ్లు,నిధులు,నియామకాలు హక్కుల సాధనే లక్ష్యం

**ఎంపల్ల పురుషోత్తం రెడ్డి**

**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. సెప్టెంబర్ 5 .విజయ కెరటం .**



ఎందరో అమరుల బలిదానాలు, ప్రజల పోరాటాలు, ఉద్యమకారుల త్యాగాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలు ఇంకా పూర్తిస్థాయిలో నెరవేరలేదని, నీళ్లు, నిధులు, నియామకాలు, ఉచిత విద్య, ఉపాధి, నాణ్యమైన ఉచిత వైద్యం, సమానత్వం, సమాన హక్కుల కోసం మరో ప్రజా ఉద్యమం అవసరమని తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా చైర్మన్ ఎంపల్ల పురుషోత్తం రెడ్డి పేర్కొన్నారు. శనివారం నల్లగొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూతెలంగాణ ఉద్యమంలో ప్రజాసంఘాలు, ఉద్యోగులు, కార్మికులు, కర్షకులు, మేధావులు, ఉద్యమకారులు కీలక పాత్ర పోషించారని, అయితే రాష్ట్రం ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్నా సామాన్య ప్రజల జీవితాల్లో ఆశించిన స్థాయిలో మార్పు కనిపించడం లేదన్నారు. గత పాలకులు, ప్రస్తుత పాలకులు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టడంలో పోటీపడుతున్నారనే విమర్శలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని తెలిపారు. ఈ పరిస్థితుల్లో పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా ప్రజాస్వామిక శక్తులన్నీ ఏకమై నూతన ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణం కోసం మరో ప్రజా పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.32 ప్రజాసంఘాలతో తెలంగాణ జేఏసీ పునర్నిర్మాణం చేసి ప్రజల హక్కులు, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 32 ప్రజాసంఘాల ప్రతినిధులు ఏకమై తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీని బలోపేతం చేస్తున్నారని తెలిపారు.తెలంగాణ జేఏసీ రాష్ట్ర చైర్మన్‌గా హైకోర్టు అడ్వకేట్ జి. కరుణాకర్ రెడ్డిని ఎన్నుకుని, ఆయన నాయకత్వంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ప్రజాసంఘాలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, ఉద్యోగులు, కార్మికులు, కర్షకులను సమన్వయం చేస్తూ జిల్లా కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.తెలంగాణ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జి. కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎంపల్ల పురుషోత్తం రెడ్డి ని జిల్లా చైర్మన్గా ఎన్నిక రాష్ట్ర కమిటీ ఏకగ్రీవ నిర్ణయమని తెలిపారు. నల్లగొండ జిల్లాలోని అన్ని ప్రజాసంఘాలు, ప్రజాస్వామిక శక్తులను సమన్వయం చేస్తూ ప్రజా సమస్యలపై ఉద్యమాలను నిర్మించాలని సూచించారు.ఈ సమావేశంలో విశ్వహిందూ పరిషత్ ప్రఖండ నాయకులు పైళ్ల మన్మథరెడ్డి, రిటైర్డ్ టీచర్ యానాల పాపిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ముచ్చపోతుల వెంకన్న, గంధం అశోక్, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు యార శ్రీను, వేల్పుల వెంకన్న, బహుజన సమాజ్ పార్టీ నాయకులు వేముల సహదేవుడు, చింతపల్లి సైదులు, తెలగమల్ల యాదగిరి, శనగోని సత్తయ్య, తండు పున్నయ్య, సామాజిక ఉద్యమకారుడు, తెలంగాణ భూమి రిపోర్టర్ వేముల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## కృష్ణాష్టమికి శ్రీలీల క్లాసికల్ టచ్.. చిన్ననాటి భరతనాట్యం వీడియో వైరల్!

- కృష్ణాష్టమి సందర్భంగా తన చిన్ననాటి భరతనాట్యం వీడియోను పంచుకున్న శ్రీలీల
- ధమాకా, భగవంత్ కేసరి చిత్రాలతో టాలీవుడ్‌లో స్టార్‌డమ్‌ను సొంతం చేసుకున్న నటి
- అనురాగ్ బసు దర్శకత్వంలో కార్తీక్ ఆర్యన్‌తో బాలీవుడ్ అరంగేట్రానికి సిద్ధం
- 'పుష్ప 2'లోని స్పెషల్ సాంగ్‌తో పాన్-ఇండియా స్థాయిలో గుర్తింపు
- హీరో కార్తీక్ ఆర్యన్‌తో డేటింగ్ రూమర్స్‌పై కొనసాగుతున్న చర్చ

శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రముఖ నటి శ్రీలీల, శ్రీకృష్ణుడికి తనదైన శైలిలో నివాళులర్పించారు. తన చిన్ననాటి భరతనాట్య ప్రదర్శనకు సంబంధించిన ఓ అందమైన వీడియోను సోషల్ మీడియాలో అభిమానులతో పంచుకున్నారు. ఈ వీడియోలో శ్రీలీల సంప్రదాయ భరతనాట్య వస్త్రధారణలో, ఆభరణాలు, ప్రత్యేక అలంకరణతో ఎంతో ఆకర్షణీయంగా కనిపించారు. "హ్యాపీ కృష్ణాష్టమి" అనే క్యాప్షన్‌తో ఈ వీడియోను పోస్ట్ చేశారు. ఇది చూసిన అభిమానులు శ్రీలీలలోని ఈ కొత్త కోణానికి ముగ్ధులవుతున్నారు. చాలా మందికి తెలియని విషయం ఏమిటంటే, శ్రీలీల శాస్త్రీయ నృత్యంలో శిక్షణ పొందిన నాట్యకళాకారిణి.2019లో కన్నడ చిత్రం 'కిస్' తో సినీ రంగ ప్రవేశం చేసిన శ్రీలీల, 'పెళ్లి సందడి' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యారు. రవితేజ సరసన నటించిన 'ధమాకా' చిత్రంతో ఆమె పాపులారిటీ పెరిగింది. ఆ తర్వాత వచ్చిన 'భగవంత్ కేసరి', 'గుంటూరు కారం' వంటి చిత్రాలు టాలీవుడ్‌లో ఆమె స్థానాన్ని మరింత పదిలం చేశాయి. ఇటీవల అల్లు అర్జున్ నటించిన 'పుష్ప 2: ది రూల్' చిత్రంలోని 'కిస్సిక్' పాటలో ప్రత్యేకంగా కనిపించి, పాన్-ఇండియా స్థాయిలో, ముఖ్యంగా హిందీ ప్రేక్షకులకు కూడా దగ్గరయ్యారు. నటిగా రాణిస్తూనే ఆమె తన ఎంబీబీఎస్ చదువును పూర్తి చేయడం విశేషం.ప్రస్తుతం శ్రీలీల తన కెరీర్‌ను మరో స్థాయికి తీసుకెళు తూ బాలీవుడ్‌లోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతున్నారు. ప్రముఖ దర్శకుడు అనురాగ్ బసు తెరకెక్కిస్తున్న ఓ రొమాంటిక్ చిత్రంలో స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆమె హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రం ఈ ఏడాదిలోనే థియేటర్లలో విడుదల కానుందని దర్శకుడు అనురాగ్ బసు ఏప్రిల్‌లోనే ధృవీకరించారు.ఇక శ్రీలీల వ్యక్తిగత జీవితం కూడా ఇటీవల వార్తల్లో నిలుస్తోంది. ముఖ్యంగా బాలీవుడ్ హీరో కార్తీక్ ఆర్యన్‌తో ఆమె రిలేషన్‌షిప్‌లో ఉన్నారంటూ ప్రచారం జోరుగా సాగుతోంది. వివిధ కార్యక్రమాల్లో వీరిద్దరూ తరచుగా కలిసి కనిపించడంతో ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూరింది. అయితే, తమ మధ్య ఉన్న బంధం గురించి శ్రీలీల గానీ, కార్తీక్ ఆర్యన్ గానీ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు.

Printed, Published Edited and Owned by MAKSOOD AHAMED MOHAMED,H.No. 5-8-222/1, Shams Nagar, BTS Nalgonda - 508 001 (Telangana State) Printed at Shekhar Graphics & Printers H.No. 5-12-719, BTS, NALGONDA 508 001, (Telangana State), Published From: Shekhar Graphics & Printers H.No. 5-12-719, BTS, NALGONDA - 508 001 (A.P.), Editor: MAKSOOD AHAMED MOHAMED Cell: 9908408528